క్లుప్తంగా

సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం



బాధిత కుటుంబానికి చెక్కు అందజేస్తున్న చంద్రశేఖర్ రెడ్డి

తలకొండపల్లి: ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజల ఆరోగ్యానికి రక్షణ అని బీఆర్‌ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. మండల పరిధి గట్టుఇప్పలపల్లికి చెందిన హర్షవర్ధన్ అనే బాలుడు ఆరోగ్య సమస్యంలో నగరంలోని ఆస్పత్రిలో చికిత్స పొందాడు. వైద్య ఖర్చుల నిమిత్తం ఫుడ్ కమిషన్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి సహకారాలతో సీఎంఆర్‌ఎఫ్ కింద బాలుడికి రూ.32 వేల చెక్కు మంజూరయింది. ఈ మేరకు శుక్రవారం చంద్రశేఖర్ రెడ్డి, గ్రామంలో బాధితుడి తండ్రి రమేష్‌కు చెక్కు అందజేశారు. కార్యక్రమంలో రాజు, నర్సింహ, గురువయ్య, తిరుపతయ్య, అశోక్, కుమార్, గోపాల్, పాండు, జీవ, వెంకటేశ్, జీవ పాండు తదితరులు పాల్గొన్నారు.

కమిటీ హాలు నిర్మాణానికి విరాళం



సంఘం సభ్యులకు విరాళం అందజేస్తున్న దాత

కడ్తాల్: నాయీబ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మాజీ వైస్ ఎంపీపీ బావండ్లపల్లి ఆనంద్ అన్నారు. శుక్రవారం ఆయన ఆ సంఘం నాయకులతో మాట్లాడి, సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం సంఘం కమిటీహాలు నిర్మాణానికి, రూ.50 విరాళం అందజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు అంజయ్య, రాజు, వెంకటేశ్, లక్ష్మణ్, శ్రీను, శివ, ధోని, గోపాల్ తదితరులు ఉన్నారు.

ఆర్థిక సహాయం

తలకొండపల్లి: మండల పరిధి చుక్కాపూర్ గ్రామ పారిశుద్ధ్య కార్మికురాలు కొప్పు కిష్టమ్మ ఆరోగ్య సమస్యలతో బాధపడుతోంది. విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన రియల్టర్ ఏమిరెడ్డి పాండురంగారెడ్డి, వైద్య ఖర్చుల నిమిత్తం.. శుక్రవారం కార్మికురాలికి రూ.20 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో రంగారెడ్డి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

గుడిమెట్ల నిర్మాణానికి శంకుస్థాపన



పూజలో దాతలు తదితరులు

యాచారం: మండల పరిధి మొండిగౌరెల్లి గ్రామంలో ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా స్వయంభు లక్ష్మీనర్సింహాస్వామి దేవాలయ గుడిమెట్ల నిర్మాణ పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. గ్రామానికి చెందిన పొరెడ్డి శారదమ్మ జ్ఞాపకార్థం ఆమె చిన్న కూతురు మొయినాబాద్ మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన సరిత మహేందర్‌రెడ్డి దంపతులు మెట్ల నిర్మాణానికి రూ.10,00,116లక్షల విరాళం ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. కార్యక్రమం అనంతరం నృసింహుడిని దర్శించుకున్నారు. త్వరలో మెట్ల నిర్మాణం పూర్తి చేయాలని నిర్వాహకులను కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు గుర్రం చెన్నకేశవరెడ్డి, మేకల యాదగిరిరెడ్డి, వీరబొమ్మల శ్రీనువాస్‌గుప్తా, తాండ్ర రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంకు శుభాకాంక్షలు



రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్ రూరల్: సీఎం రేవంత్‌రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకొని శుక్రవారం ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లా పర్యటనలో భాగంగా వలిగొండ మండలం సంగెం గ్రామంలో నిర్వహించిన సభలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే

- చేవెళ్లలో 16,905 కుటుంబాల గుర్తింపు
- మూడోరోజు పూర్తయిన స్టిక్కరింగ్
- నేటి నుంచి సమగ్ర వివరాల సేకరణ
- ఎంపీడీఓ హిమబిందు



స్టిక్కరింగ్‌ను పరిశీలిస్తున్న ఎంపీడీఓ హిమబిందు

చేవెళ్ల: తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా మూడురోజుల పాటు నిర్వహించిన కుటుంబాల గుర్తింపు ముగిసిందని, శనివారం నుంచి కుటుంబ వివరాల సేకరణ నిర్వహిస్తారని చేవెళ్ల ఎంపీడీఓ బి హిమబిందు పేర్కొన్నారు. చేవెళ్ల మండలంలో శుక్రవారం మూడోరోజు స్టిక్కర్లు అతికించారు. ఆలూరు గ్రామంలో నిర్వహిస్తున్న సర్వేను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా హిమబిందు మాట్లాడారు. ఈ సర్వేను మండల సూపర్‌వైజర్లు ఎప్పటికప్పుడు తనిఖీలు చేశారని, సాయంత్రం వరకు జరిగిన ఈ సర్వేలో మండలంలో మొత్తం 146 బ్లాక్‌ల పరిధిలో 16,905 కుటుంబాలను గుర్తించినట్లు ఆమె చెప్పారు. ఈ కుటుంబాల గుర్తింపు ఆధారంగా మండలానికి సర్వేఫాంలు ఉన్నతాధికారులు అందించనున్నట్లు తెలిపారు. మండలంలో ఏ ఒక్క కుటుంబాన్ని వదలకుండా అన్ని కుటుంబాలను సర్వే నిర్వహించామన్నారు. మండలంలో నేటి నుంచి గ్రామాల్లో కుటుంబ వివరాల సేకరణ సర్వే కొనసాగనుందన్నారు. కుటుంబాల గుర్తింపు వివరాలను ఉన్నతాధికారులకు నివేదించినట్లు చెప్పారు. దీని ప్రకారం శనివారం ఉదయం వరకు మండలానికి సర్వే ఫాంలు అందుతాయని వాటిని ఎన్యుమరేటర్లకు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ సర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు. ఎలాంటి అపోహలకు పోవద్దని సర్వే సిబ్బందికి పూర్తి సమాచారం అందించాలని సూచించారు.

ప్రభుత్వాలు మారినా అభివృద్ధి శూన్యం

- రోడ్ల పరిస్థితి అధ్వానం
- పట్టించుకోని అధికారులు
- సీపీఐ మండల కార్యదర్శి శ్రీనివాస్



కనకమామిడి రోడ్డు గుంతలను చూపిస్తున్న శ్రీనివాస్ తదితరులు

మొయినాబాద్ రూరల్: రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినా గ్రామాల్లో అభివృద్ధి శూన్యమని సీపీఐ మండల కార్యదర్శి కె.శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కనకమామిడి, కంచమోనీగూడ, తోల్‌కట్ట, నక్కలపల్లి, ఎత్‌మార్‌పల్లి గ్రామాల రోడ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కనకమామిడి నుంచి కంచమోనీగూడ, చాకలిగూడ, వెంకటాపూర్ గ్రామాల రోడ్డు ఎన్నో సంవత్సరాల నుంచి అభివృద్ధికి నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సజ్జన్‌పల్లి, నక్కలపల్లి, కేతిరెడ్డిపల్లి గ్రామాల రోడ్లు అధ్వానంగా తయారయ్యాయని పేర్కొన్నారు. రోడ్లు గుంతలమయంగా మారడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడిన సంఘటనలు ఉన్నాయన్నారు. ఈ విషయంలో పట్టించుకునే అధికారులు కరువయ్యారని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణగౌడ్, కె.రత్నం, బోనాల ప్రభాకర్, వెంకటయ్య, నర్సింహులుగౌడ్, విఠలయ్య, రాములు, రవీందర్‌రెడ్డి, సుగుణాకర్‌రావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

రాజేందర్‌రెడ్డి ఆశయ సాధనకు కృషి

మండలి చీఫ్‌విప్
డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి



షాబాద్: నివాళులర్పిస్తున్న మహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి, తదితరులు

చేవెళ్ల: పట్నం రాజేందర్‌రెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తామని చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని పట్నం రాజేందర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్నం వారసులైన కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, షాబాద్ మాజీ జెడ్పీటీసీ, బీఆర్‌ఎస్ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు పట్నం అవినాష్‌రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, మహేందర్‌రెడ్డి తనయుడు రినీష్‌రెడ్డిలు హాజరై నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ పి. క్రిష్టారెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గం ఇన్‌చార్జి పామెన బీంభరత్, బీఆర్‌ఎస్ నియోజకవర్గం దేశమొళ్ల ఆంజనేయులు, కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నాయకులు వెంకట్‌రెడ్డి, వీరందర్‌రెడ్డి, ఆగిరెడ్డి, మహేందర్‌రెడ్డి, శంకర్, ప్రభాకర్, నర్సింలు, మాధవ్‌రెడ్డి, మాణిక్యరెడ్డి, నర్సింలు, చందు, తదితరులు పాల్గొన్నారు.

షాబాద్: దివంగత నేత పట్నం రాజేందర్‌రెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తామని ప్రభుత్వ చీఫ్‌విప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్నం రాజేందర్‌రెడ్డి జయంతి సందర్భంగా షాబాద్ మండల కేంద్రంలోని పీఆర్‌ఆర్ మినీ స్టేడియం, పీఆర్‌ఆర్ కళాశాల, మండల పరిధిలోని ముద్దెంగూడ, గొల్లూరుగూడ గ్రామాల్లోని రాజేందర్‌రెడ్డి విగ్రహాలకు కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ యువనేత పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి, షాబాద్ జెడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డితో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలోనే షాబాద్ మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతామన్నారు. పట్నం రాజేందర్‌రెడ్డి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, పేద ప్రజల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేసేవాడని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ చల్లా శేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కోట్ల మహేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గూడూరు నర్సింగ్‌రావు, ప్రధాన కార్యదర్శి శ్రీరాంరెడ్డి, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్లు నక్క శ్రీనివాస్‌గౌడ్, పొన్న నర్సింహారెడ్డి, వెంకటయ్య, జడల రాజేందర్‌గౌడ్, చాంద్‌పాషా, మధుసూదన్‌రెడ్డి, సుధా యాదయ్య, ప్రభాకర్‌రెడ్డి, ముక్కు విశ్వంమాదిగ, సంజీవ, శ్రీనివాస్‌రెడ్డి, ఇమ్రాన్, ముఖ్రంఖాన్, దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

క్రషర్ మిషన్ ఏర్పాటు చేయొద్దని వినతి

కొందుర్గు: జిల్లేడ్ చౌదరిగూడ మండలం పద్మారం శివారులో క్రషర్ మిషన్ ఏర్పాటు చేయొద్దని పరిసర పొలాల రైతులు శుక్రవారం తహసీల్దార్ జగదీశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఇక్కడ క్రషర్ ఏర్పాటుచేస్తే పంట పొలాలు దెబ్బతింటాయని, వ్యవసాయ బోర్లు దెబ్బతింటాయని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ విషయంలో అధికారులు విచారించి క్రషర్ ఏర్పాటును నిలిపివేయాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో యాదగిరి, యూసూప్, గౌస్, యాదగిరి గౌడ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతత

బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి
వెంకటేశ్ గుప్తా



ఆలయ కమిటీ సభ్యులకు విరాళం అందజేస్తున్న జగదీశ్వర్

షాద్‌నగర్: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కక్కునూరి వెంకటేశ్ గుప్తా పేర్కొన్నారు. ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని మొగిలిగిద్ద గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి శుక్రవారం విశ్రాంత తహసీల్దార్ సరాపుజగదీశ్వర్ రూ.25వేలను అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్ గుప్తా మాట్లాడారు. దేవాలయాల పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ఆలయ నిర్మాణానికి విరాళం అందజేసినందుకు సరాపు జగదీశ్వర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చెస్‌లో విద్యార్థుల ప్రతిభ అభినందనీయం



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ మాలతి

చేవెళ్ల గురుకుల పాఠశాల
ప్రిన్సిపాల్ మాలతి

మొయినాబాద్ రూరల్: మేడ్చల్ జిల్లాలో నిర్వహించిన చెస్‌లో చేవెళ్ల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థుల ప్రతిభ అభినందనీయమని పాఠశాల ప్రిన్సిపాల్ మాలతి పేర్కొన్నారు. మండల పరిధిలోని తోల్‌కట్ట సమీపంలో గల చేవెళ్ల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థులు సంధ్య, వెన్నెల, ప్రణిత స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ బోడుప్పల్‌లో నిర్వహించిన అండర్-14, 17 పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం చేవెళ్ల పాఠశాల ఆవరణలో విద్యార్థులను అభినందించారు.

ఐఏఎస్ అభ్యర్థులు దేశభక్తితో పనిచేయాలి

ఐఏఎస్ అకాడమీ చైర్మన్
కృష్ణప్రసాద్



మాట్లాడుతున్న కృష్ణప్రసాద్

మొయినాబాద్: ఐఏఎస్ అభ్యర్థులు సామాజిక, దేశభక్తి భావనతో పనిచేయాలని 21వ సెంచరి ఐఏఎస్ అకాడమీ వ్యవస్థాపకుడు, చైర్మన్ పి.కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. మండల పరిధిలోని చిలుకూరు రెవెన్యూలోని కేజీరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం మొదటి ప్రయత్నంలోనే ఐఏఎస్ సాధించండి అనే అంశంపై యూపీఎస్సీ మాస్టర్ క్లాస్ పేరుతో సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశంలో సివిల్ సర్వీస్ సర్వెంట్స్‌కు ప్రత్యేక అధికారాలు ఉన్నాయన్నారు. సివిల్ సర్వీస్‌లో సీటు సాధించడానికి ఏకాగ్రత ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సాయిసత్యనారాయణరెడ్డి, ట్రైనింగ్, ప్లేస్మెంట్ హెడ్ డేనియల్ ప్రభాకర్, జీ5 డైరెక్టర్ గిరి ప్రకాశ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటలిజెన్స్ సిస్టమ్స్ కమ్యూనికేషన్ అవసరం

రాజస్థాన్ సెంట్రల్ యూనివర్సిటీ
రిటైర్డ్ వీసీ ప్రొఫెసర్ అరుణ్‌కుమార్ పూజారి

మొయినాబాద్ రూరల్: అంతర్జాతీయంగా ఇంటలిజెన్స్ సిస్టమ్స్ కమ్యూనికేషన్ మెరుగుపడుతోందని దానిని మరింత అభివృద్ధి చేసేందుకు ఈసీఈ విభాగం విద్యార్థులకు బోధిస్తే అంతర్జాతీయంగా అభివృద్ధి చెందుతుందని రాజస్థాన్ సెంట్రల్ యూనివర్సిటీ రిటైర్డ్ వీసీ ప్రొఫెసర్, హైదరాబాద్ మహేంద్ర విశ్వవిద్యాలయం ఏఐ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి, సలహాదారులు ప్రొఫెసర్ అరుణ్‌కుమార్ పూజారి పేర్కొన్నారు. శుక్రవారం అమ్డాపూర్ చౌరస్తాలోని జేబీఐటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీఈ డిపార్ట్‌మెంట్ పరికరాలు ఇంటలిజెన్స్ సిస్టమ్, కమ్యూనికేషన్ టిస్క్-2024పై 2వ అంతర్జాతీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మేధో వ్యవస్థలు వాటి అనువర్తనలలో తాజా పురోగతులు పెంపొందించుకునేందుకు కృషి చేయాలన్నారు. ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థుల నైపుణ్యం పెంపొందించుకునేందుకు కృషి చేయాలని సూచించారు. ఆధునిక కమ్యూనికేషన్ టెక్నాలజీలలో ఇంటలిజెన్స్ సిస్టమ్‌ల ఏకీకరణపై వివరించారు. ప్రిన్సిపాల్ పీసీ కృష్ణమాచారి మాట్లాడుతూ.. టిస్క్-2024 పరిశోధకులు, విద్యావేత్తలు, పరిశ్రమల నిపుణుల కోసం ఆలోచనలను మార్పిడి చేసుకోవడానికి ఎంతో అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ సాయన్ చటర్జి, జేబీఐఈటీ డైరెక్టర్ సంజయ్, కాన్ఫరెన్స్ చైర్ పర్సన్ డాక్టర్ సుల్తానా, ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ జానా, ఇమాన్యుష్య శర్మ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కి పూర్వ వైభవం తెస్తాం



ఆంజనేయులు జన్మదిన వేడుకల్లో కార్తీక్‌రెడ్డి, కృష్టారెడ్డి తదితరులు

బీఆర్‌ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు
పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి

చేవెళ్ల: బీఆర్‌ఎస్‌కి పూర్వ వైభవం తెస్తామని రాష్ట్ర యువజన నాయకుడు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి పేర్కొన్నారు. చేవెళ్ల మండలకేంద్రంలో బీఆర్‌ఎస్ నియోజకవర్గం నాయకుడు, సీనియర్ తెలంగాణ ఉద్యమకారుడు దేశమొళ్ల ఆంజనేయులు జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకుడు కార్తీక్‌రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ పి. కృష్టారెడ్డి హాజరై ఆంజనేయులకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉద్యమ సమయంలో ఈ ప్రాంతంలో ఉద్యమకారుడిగా ఆంజనేయులు చేసిన కృషి మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, డీఎం. చందు, నర్సింలు, రాంప్రసాద్, గని, ఆంజనేయులు, రాఘవేందర్‌రెడ్డి, మహేందర్, భాస్కర్, పాండు, మాదవ్‌రెడ్డి, మాణిక్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి

సేవా స్ఫూర్తి ఫౌండేషన్
ప్రాజెక్ట్ మేనేజర్ రత్నాకర్



అవగాహన కల్పిస్తున్న రత్నాకర్

షాబాద్: కుసుమ పంట సాగు చేసే రైతులు సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని సేవాస్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ రత్నాకర్ పేర్కొన్నారు. శుక్రవారం షాబాద్ మండల పరిధిలోని ముద్దెంగూడ, రేగడిదోస్వాడ, తిర్మలాపూర్, బొబ్బిలిగామ, పూడూరు మండలం మిట్టకంకల్ గ్రామాల్లో రైతులకు ఐఎస్‌ఎఫ్ 764 కుసుమ విత్తనాలు పంపిణీ చేసిన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. భారతీయ నూనె గింజల పరిశోధన స్థానం రాజేంద్రనగర్ వారి సహకారంతో సేవాస్ఫూర్తి పౌండేషన్ ఆధ్వర్యంలో కుసుమ పంట సాగుకు ప్రోత్సహిస్తున్నామన్నారు. రైతులు కుసుమ విత్తే సమయంలో తీసుకోవాల్సిన చర్యలు, మొక్కలు, ఎరువుల యాజమాన్యం, తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించామన్నారు. నేల ద్వారా సంక్రమించే తెగుళ్ల నివారణ, విత్తనాలను ట్రైకోడెర్మాతో విత్తనశుద్ధి చేసే విధానంపై రైతులకు వివరించామన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు చంద్రారెడ్డి, శ్రీనివాస్, రాంరెడ్డి, చెన్నయ్య, మల్లేశ్, మాధవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బీసీ సేన మండల కమిటీ నియామకం



మండల కమిటీలో బీసీ నాయకులు

కొందుర్గు: బీసీ సేన కొందుర్గు మండల కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి బీసీ సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బీసీలంత ఏకమై హక్కుల సాధనకు పోరాటం చేయాలన్నారు. మండల కమిటీ అధ్యక్షుడిగా చెక్కల చందు, ఉపాధ్యక్షుడిగా లింగం, ప్రధాన కార్యదర్శిగా మధు, కోశాధికారిగా నరేందర్ ఎన్నికయ్యారు. బీసీ సేన జిల్లా ఉపాధ్యక్షుడు ప్రశాంత్, శివకుమార్, మల్లేష్, నరేష్, నర్సింహచారి పాల్గొన్నారు.

ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

నియోజకవర్గంలోని ఆయా మండలకేంద్రాల్లో, గ్రామాల్లో కాంగ్రెస్ నేతలు శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అభిమానులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్ కేక్ కట్ చేసి, స్వీట్లు తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అనంతరం వేంకటేశ్వరస్వామి దేవాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి పేరుతో అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని నవోదయ వృద్ధాశ్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రూ. 50వేల విరాళం అందజేశారు. బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి కలకాలం సుఖశాంతులతో జీవించాలని ఆయన కోరారన్నారు. అనంతరం పలువురు మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధికి సమష్టిగా పనిచేయాలన్నారు.



షాద్‌నగర్ రూరల్: ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేస్తున్న వీర్లపల్లి శంకర్



షాబాద్: కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్ తదితరులు



కొందుర్గు: పెన్నులు, నోటుపుస్తకాలు పంపిణీ చేస్తున్న రేవంత్ రెడ్డి అభిమానులు



కొత్తూరు: విద్యార్థినులకు పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు



కేశంపేట: కేక్‌కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు